

# నవభూమి

## నల్లగొండ అనుబంధం

18 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే

# నిజమైన వారసులు

◆ రాజకీయ లబ్ధి కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, కాంగ్రెస్: జూలకంటి



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 17:–** తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ బిజెపిలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి శెట్టిపాలెం పచ్చరిగడ్డ మొల్కపట్నం మీదుగా రావులపెంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.0 రావులపెంటలోని సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో అమరులైన పుట్ట మల్లయ్య భార్య లక్ష్మమ్మకు సీనియర్ నాయకులైన చింతకుంట్ల రాములు, గాదే పద్మ, బంగారయ్యలకు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం కమ్యూనిస్టులు వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు నిజాం నవాబుకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగాఓ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని చెప్పారు. ఆనాడు బిజెపి పార్టీ లేదని, అప్పుడు జరిగిన పోరాటం భూస్వామ్యులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేద ప్రజలు చేసిన పోరాటమని చెప్పారు కానీ బిజెపి నాయకులు దానిని ముస్లిం, హిందువుల పోరాటంగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం నవాబు పాలనలో కీలకంగా ఉన్న నాయకులకు పదవులు ఇచ్చి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిజాం నవాబుకు మద్దతు తెలిపిందని ఇప్పుడు ప్రజాఓ పాలన పేరిట దినోత్సవంఓ నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు పేదలు ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. ఆనాటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చిత్రీకరించే మోసాలను పసిగట్టి చైతన్యవంతులు కావాలని కోరారు. అమరవీరుల ఆశయాలను సాధించేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుంటారన్నారు. వారోత్సవాలు జరిగే సమయంలో సిపిఐఎం శాఖ మండల మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలను అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, పోలెబోయిన వరలక్ష్మి, ఆయూబ్, నాయకులు శ్రీనివాస్, దేశిరంనాయక్, సత్యనారాయణరావు, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, కోటిరెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కె.రమేష్, అరుణ, గోవర్ధనా, నాగిరెడ్డి, కుర్ర సైదా, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

### ఎంసిపిఐయు ఆధ్వర్యంలో సాయుధ

# పోరాట ఉత్సవం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 17:–** ఎంసీపీఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలో నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భీమిరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహం వద్ద వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభ పోతుగంటి కాశి అధ్యక్షతన నిర్వహించి ఎంసిపిఐయు ఎర్ర జెండాను కేంద్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇంచార్జ్ గోనె కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు కేంద్ర, రాష్ట్ర నాయకులు కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, ఎస్కే.నజీర్, వస్కుల మట్టయ్యలు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, దేవులపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులన్నారు. సాయుధ పోరాట లక్ష్యాలు నేటికీ నెరవేరలేదన్నారు. మట్టి మనుషులకు విప్లవ ఓనమాలు నేర్పిన భీమిరెడ్డి, ఓంకార్ ల ఆశయ సాధన కోసం పోరాడాలన్నారు. వెట్టి చాకిరీకి, నిజాం రజాకార్ల, భూస్వామ్యులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగిందన్నారు. 3వేల గ్రామాలలో విస్తరించి ఎర్రజెండా నాయకత్వంలో పనిచేసినారాన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాటం జరిగకపోతే హైదరాబాద్ భారతదేశంలో విలీనమయ్యే పరిస్థితి ఉండేది కాదన్నారు, ఇది ఎర్రజెండా కమ్యూనిస్టుల విజయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగానే తెలంగాణలో నేటికీ అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు భరత్, సోమన్న, జ్యోతి, ఉగ్రయ్య, మారయ్య, కోటయ్య,కిరణ్, సందీప్, మురళి, హరి, ప్రశాంత్, పవన్,లింగమ్మ, ఇమ్మానుయేల్, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు

# 101 యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





# గాడి తప్పిన రవాణా శాఖ



## పద్మశాలి చేనేత కార్మిక సంఘం నూతన కమిటీ ప్రత్యేక పూజలు

### నిర్వహిస్తున్న నూతన అధ్యక్షుడు అంకం పాండు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 17** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం సోమవారం జరిగిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల లెక్కింపులో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన అంకం పాండు 490 ఓట్ల మెజార్టీతో తన సమీప అభ్యర్థి అయిన సీత కృష్ణ పై ఘన విజయం సాధించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం తనతో పాటు ఎన్నికైన పానల్ సభ్యులతో కలిసి పద్మశాలి ఆరాధ్య దైవమైన మద్దెలమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా దేవాలయ చైర్మన్ నూతన అధ్యక్షుని తోపాటు ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఇక వీరితో పాటు మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ,నూతన డైరెక్టర్లు భారత భూషణ్ ,బిట్ల గణేష్, రుద్ర సూర్యప్రకాష్ ,గుర్రం హేమలత ,ఆలయ ఉపాధ్యక్షుడు చింతకింది దామోదర్, మెరుగు ఎత్తి నందం, ప్రధాన కార్యదర్శి కడవేరు రమేష్, కోశాధికారి తడక వెంకటేష్,సభ్యులు వనంకృష్ణ , సురపల్లి వాసుదేవ్,తదితరులు ఉన్నారు

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా గణేష్ రథోత్సవం

### రథోత్సవ ఊరేగింపులో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 17** భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అభినవ యూత్ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా స్వామి గారి రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి కోలాటాల ఊరేగింపుతో స్వామివారిని నగరపురవీధుల గుండా రథోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు దేవాలయ అధ్యక్షుడు కడవెర వెంకటేష్ ,యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, ఉపాధ్యక్షులు సుంకి సాయికుమార్ ,కార్యదర్శి వేముల నరేష్ ,కోశాధికారి వల్లాల బాలరాజ్ ,సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, సభ్యులు కొయ్యడ లింగస్వామి , గుజ్జ పద్మా ఋషి, సిద్దుల దయాకర్ ,గుండు శ్రీధర్, బిట్ల బాలకృష్ణ ,గంజి నరసింహ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### భూధాన్ పోచంపల్లి 101 యూత్ ఆధ్వర్యంలో

# మహా అన్నదానం

◆ స్వామివారి వద్ద అన్నదానాన్ని ప్రారంభిస్తున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 17** భూధాన్ పోచంపల్లిపురపాలక కేంద్రంలో 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా మంగళవారము గణనాధుని వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాత పట్టణ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి రజిని దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగాయూత్ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, సభ్యులతో కలిసి అన్నదాన కర్తను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్, ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్ ,సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి, కోశాధికారి వంగూరి శివ శంకర్,క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులు దొడ్డమోని ఉదయ్, బాలమైసి నవీన్, గౌరవ సభ్యులు పూప్పాల రవి ,వంగూరి క్రాంతి కుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, చేరాల కిరణ్ కుమార్, చెక్క శ్రీకాంత్, వంగూరి రాము , చేరాల విక్రం, వంగూరి రాజ్ కుమార్, చేరాల నరేష్, చింతల కుమార్,పుప్పాల శివ, వంగూరి బాలరాజు ,వంగూరి కుమార్, వంగూరి కుమార్,కస్తూరి అనిల్, ధనమోని విజయ్ ,గునిగంటి శేఖర్, దొడ్డమోని వంశీ,అన్నం రాజేష్ ,చిట్టిమల్ల ప్రవీణ్, గునిగంటి శంకర్, పుప్పాల ప్రవీణ్,చేరాల శ్రీకాంత్,ధనమోని శివ, దామెర స్వామి,చేరాల నిఖిల్, చేరాల మహేందర్, అరుణ్ ,దామెర శివ, అనిల్,గాండ్ల సన్నీ, పుప్పాల సతీష్, బాలమైసి అరవింద్, వంగూరి శివ,కొడే రవి , విష్ణు , వైష్ణవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నిమజ్జనంలో అపశృతి

# ఈతరాక యువకుడి మృతి

◆ కన్నీరు విలపిస్తున్న కుటుంబ సభ్యులు







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 17** వినాయకుడిని నిమజ్జనం చేద్దామని చెరువులోకి దిగి ఈతరాక యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జిబ్లక్పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు చోటుచేసుకుంది.ఎస్సై భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని శివారు కాలనీ ముష్టోని బావి కాలనీవాసుడైన పబ్బగాని ప్రవీణ్ యాదవ్ 27 సంవత్సరాల యువకుడు తన కాలనీ స్నేహితులతో కలిసి తన ఇంటి ముందే గణేష్ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ప్రవీణ్ హైదరాబాదులో తన బావ వద్ద సివిల్ కాంట్రాక్టర్ గా పని చేస్తూ ఉండేవాడు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని గత మూడు రోజుల క్రితం ప్రవీణ్ గ్రామానికి చేరుకున్నాడు. సోమవారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించగా అర్ధరాత్రి దాటిందని చెరువు వద్ద వెలుతురు సరిగ్గా లేదని మంగళవారం ఉదయం నిమజ్జనం చేద్దామని తిరిగి ఉదయం 8 గంటలకు 20 మంది యువకులు డాక్టర్లకు గణనాధుని చెరువు వద్దకు తీసుకెళ్లారు. ట్రాక్టర్ డ్రైవర్ మహిళ గాని సత్తయ్య చెరువు వద్దకు వినాయకుని తీసుకువెళ్లాడు. ఈ నేపథ్యంలో ప్రవీణ్ చిన్న గణనాథుడిని నిమజ్జనం చేద్దామని చెరువులో ఒక మూల లో చిన్న గణనాథులను నిమజ్జనం చేయడానికి వెళ్ళాడు. మిగతా వారంతా టాక్టర్లో నుండి పెద్ద గణనాథుడిని దించి నిమజ్జనం కోసం చెరువులోకి తీసుకెళ్లారు.గణనాథుడిని వేసి తిరిగి ఒడ్డుకు వచ్చే క్రమంలో నాని, సన్నీ, బన్నీ, తిరిగి రాలేకచెరువులో మునిగిపోతున్నారని తెలుసుకున్న టక్టర్ డ్రైవర్ సత్తయ్య, విజయని యువకులు ఈ ముగ్గురిని ఒడ్డుకు గుంజడం తో పెను ప్రమాదం తప్పింది. వీరంతా అప్పటికే ఊపిరి పీల్చుకొని అటు ఇటు చూడగా ప్రవీణ్ కనిపించడం లేదని ఒక్కసారి వెతకడం ప్రారంభించారు. అటు మూలకే వెళ్లాడని కనిపించడం లేదని విజయ్ సత్తయ్య చెరువులోకి దిగి లోపల మునిగి వెతకగా ప్రవీణ్ నీటి లోపల మునిగి పోయి ఉన్నాడు వెంటనే అతన్ని ఒడ్డుకు చేర్చి చూడగా అప్పటికే ప్రవీణ్ మృతి చెందాడు. ఎస్సై భాస్కర్ రెడ్డి సమాచారం తెలుసుకొని మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

# పెన్ పహాడ్ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజా పాలన దినోత్సవం







**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 17( నవభూమి)** భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.. హైదరా బాద్ సంస్థానం మాత్రం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో మగ్గింది. చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వ 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. అయితే దీన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా' జరుపుకోవా లని ఆదేశించింది.. ఈ నేపథ్యం లోనే సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ జరిపారు. పెన్ పహాడ్ పోలీస్స్టేషన్లో రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఏ ఎస్సై జానకి రాములు,తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లాలు, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రసాద్, ఎంపీడీవో జంజన వెంకటేశ్వర్లు, సెర్ఫ్ కార్యాలయంలో అధ్యక్షురాలు మంజుల, ఏపీఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి తదితరులు జెండావిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** హుజూర్నగర్ పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం హుజూర్నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం కార్పెంటర్ సంఘం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలోవిశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వకర్మ భగవాన్ యొక్క ఫోటో కు పూలమాలతో అలంకరించి ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అలంకరణ మరియు అభిషేకం పూజా కార్యక్రమాలుభక్తి శ్రద్ధతో హెూమం నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చేపూరి నరసింహ చారి తాళ్లూరి హనుమ చారిగోధురిబ్రహ్మచారి దేశోజుఉపేంద్ర చారి పెద్దోజుసూర్యనారాయణ బంగారు బ్రహ్మచారి వీరాచారి నెమ్మోజు నవీన్ శ్రీపాది రంగయ్య చామర్తి నాగాచారి రుద్రోజు శ్రీనివాస చారి మంగాచారి పర్వతపు సతీష్ రూపా చారి లింగగిరి దుర్గా జగదీష్ నరసింహ చారి నవీన్ శంకరాచారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆంజనేయ స్వామి వారికి

# పంచామృత అభిషేకం

**హుజూర్‌నగర్ నవభూమి ప్రతినిధి** బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహెూర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం ఉదయం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సహకరించినవారు మంగళగిరి శ్రీకాంతాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులు,ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గురవయ్య, యరగాని పూర్ణ, ములుగు రాజశేఖర్, మంచి కంటి కృష్ణ చైతన్య, ప్రేమేశ్వరరావు, శీలం నరసింహరెడ్డి, పులిపాటి వెంకటేశ్వర్లు, వెంకట రమణారావు, కటకం ప్రవీణ్, అమర్నాథ్, వెంకట నరసింహారావు, వెంకటేశ్వర్లు, రమేష్, పుల్లయ్య చారి, హనుమంతరావు, మోహన్ రావు, సూర్య శ్రీనివాసరావు, రవికుమార్, గందే వెంకటేశ్వర్లు, ఎలుగురి గౌరీ శంకర్, ఉమామహేశ్వర్, సురభి సైదులు, దమయంతి, గర్నె భారతమ్మ, కర్నాటి నాగలక్ష్మి, లక్ష్మి, అనసూర్య, ఉషారాణి,



పద్మ, ఆదిలక్ష్మి, వీణ, గాయత్రి, నాగ సునీత, ఝాన్సీరాణి, రాధిక, స్పందన,ఆలయ సిబ్బంది, గుమ్మేత గోవింద్ రెడ్డి, యరగాని కిరణ్ గౌడ్, యరగాని రమేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# భారీ ధర పలికిన లడ్డూ

**కోదాడ-నవభూమి:** కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాట ఏటా రికార్డు స్థాయిలో ఉంటుంది.

కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన లడ్డూ వేలంలో న్యూ కోదాడ శిర్డీ లారీ సప్లయ్ కార్యాలయ యజమానులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, కంబాల వీరబాబులు రూ. 1,15,116లకు దక్కించుకున్నారు. వారు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా 252 కిలోల లడ్డూను అందుకున్నారు. గట్ల కోటేశ్వరరావు, కాన్వాసింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు



వీరారెడ్డి, రాజారావు, ఉపాధ్యక్షుడు మధు, శ్రీనివాసరెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

# వేలం పాటలో దక్కించుకున్న లడ్డూతో శ్రీకాంత్‌రెడ్డి

**చౌటుప్పల్-నవభూమి:** మండలంలోని ఆరెగూడెంలో రామాలయం దగ్గర ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద సోమవారం రాత్రి నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ. 2.60 లక్షలు పలికింది.

ఆ గ్రామానికి చెందిన ఎన్నెపల్లి శ్రీకాంత్‌రెడ్డి వేలంలో అధికంగా పాట పడి కైవసం చేసుకున్నారు.

మోత్కూరు: మోత్కూరు మండలం దాచారంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని లడ్డూ పాట నిర్వహించారు. మాజీ సర్పంచి అండెం రజిత-రాజిరెడ్డి దంపతులు రూ. లక్షకు పాడారు.

వలిగొండ: మండల కేంద్రంలోని వైఎస్‌సీపీ ఆధ్వర్యంలో లడ్డూ వేలం నిర్వహించారు. లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంధమల్ల మల్లమ్మ - బాలయ్య దంపతులు రూ. 68,116 వేలకు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఇరవై ఏళ్లుగా వేలం పాడి లడ్డూను దక్కించుకుంటున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చెప్పారు.



# సూర్యాపేట సద్దుల చెరువులో.. నిమజ్జనం



**సూర్యాపేట-నవభూమి:** సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు, జిల్లావ్యాప్తంగా గణేశ్ నిమజ్జనోత్సవం సోమవారం వైభవంగా జరిగింది.

సూర్యాపేట పట్టణం, ఆయా వాడల్లో నెలకొల్పిన విగ్రహాలను డప్పుచప్పుళ్లతో, కోలాటాలతో భక్తులు గంగఒడికి చేర్చారు. పట్టణంలోని ఆయా వాడల్లో కమిటీ సభ్యులు లక్కీడ్రాలు నిర్వహించగా భక్తులు స్కూటీలను బహుమతులుగా గెలుచుకున్నారు. పట్టణంలోని వేదాంత భజన మందిరంలో పూజలందుకున్న గణపతి లడ్డూను రూ. 1,20,000 లకు కొత్తూరు సందీప్ దక్కించుకున్నారు. ఉదయం నుంచి మొదలైన నిమజ్జన క్రతువు రాత్రివరకు కొనసాగింది.




## మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణకు ప్రతిపాదన

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 17:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్(రెవిన్యూ డివిజన్) స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించేందుకు అనుమతి కోరుతు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్టు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి తెలిపారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ కు ప్రజలు తరచు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కు పోవడం వల్ల అక్కడ రద్దీ, పని భారం ఎక్కువ అవుతున్నదని, మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రజావాణి ఏర్పాటు చేస్తే డివిజన్ స్థాయి అధికారులతో సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని, డివిజన్ స్థాయిలో ప్రజావాని నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్టు తెలిపారు. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మిర్యాలగూడ డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఋణమాఫీ కానీ రైతుల సర్వే, ఇంటింటికీ ఓటరు నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూన్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, డిఎఓ ఎండీ.సాదత్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**భువనగిరి:నవభూమి,** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రగతిని ఆవిష్కరించారు . రాచరికపు వ్యవస్థ నుంచి ప్రజాపాలన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని సుఖేందర్ రెడ్డి అన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ , భువనగిరి కలెక్టర్ హనుమంతు కే జండగే, అదనపు కలెక్టర్లు గంగాధర్ బెండ్ షాలోమ్ మున్సిపల్ చైర్మన్ భూతంశెట్టి వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొన్నారు.భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం ఈ రోజు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ గారు జాతీయ పతాకం ఎగురవేయడం జరిగింది.

### నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణానికి

# నేడు భూమి పూజ





ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 17:-** మిర్యాలగూడ పట్టణం నార్కట్ పల్లి - అద్దంకి బై పాస్ రోడ్డుపై సుమారు రూ.110కోట్ల వ్యయంతో నాలుగు ఫ్లై ఓవర్లకు ఈ నెల 18న రాష్ట్ర మంత్రులు భూమి పూజ చేయనున్నారని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం ఆ వై జంక్షన్ వద్ద రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో 4 ఫ్లైఓవర్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, అనంతరం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో మహబూబాబాద్ జిల్లాలో వరద బాధితులకు రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో 30 టన్నుల బియ్యం పంపడం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొంటారన్నారన్నారు. భూమి పూజ స్థలాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించాలని తెలిపారు. వారికి తమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేసినట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# ఐక్యతకు సరిపోదా శనివారం!

**మాడ్గులపల్లి, నవభూమి,** శనివారం అంటే వారంలో ఒక రోజు కానీ మాడ్గులపల్లి మండలం కేశవాపురం గ్రామస్థులకు ఒక పవిత్ర దినం.ఆ రోజు కులమతాలకతీతంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం వద్దకు చేరుకుని భజనలు, కోలాటం వేస్తూ.. కీర్తనలు పాడటం ఆనవాయితీ. మూడేళ్ల క్రితం వరకు గ్రామంలో పురాతన చిన్న రామాలయం ఉండేది. గ్రామస్థులంతా కలిసి మరోచోట రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయాలను వేర్వేరుగా నిర్మించారు. ఆ దేవాలయాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించి నిత్య పూజలు చేసేవారు. చిన్న గుడి ఉన్న సమయంలో ఏటా శ్రావణమాసంలో శనివారం భజనలు, కోలాటం వేసేవారు. ఇలా చేస్తే పుణ్యం లభిస్తుందని మేళ్లచెరువు పురోహితుడు రాధాకృష్ణమూర్తి చెప్పారు. అదే మాటను తూచా తప్పకుండా గ్రామస్థులంతా రెండేళ్లుగా పాటిస్తున్నారు. శనివారమే కాకుండా వినాయక చతుర్థి పురస్కరించుకొని గ్రామమంతా నలభై ఏళ్లుగా ఊరిలో ఒకే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వినాయక నవరాత్రుల్లో సైతం గ్రామస్థులు భజనలు, కోలాటాల్లో నిమగ్నమవుతున్నారు. పూర్వం నుంచే ఈ గ్రామంలో డప్పు, కోలాటం కళాకారులు ఎక్కువగా ఉన్నారు. ఇదే గ్రామానికి చెందిన మహిళ కొండేటి భిక్షమ్మ అందరినీ కలుపుకుని కోలాటం ఆడుతూ, నేర్పిస్తూ ఉంటారు. ఈమె ఇటీవల సినీ గాయకురాలు మంగ్లీతో కలిసి రావు తల్లి.. రావు తల్లి రేణుకెల్లమ్మ అంటూ పాడిన పాట ఈ గ్రామానికి మరింత గుర్తింపు తెచ్చింది.నిత్యప్రసాదం..శనివారం భజనల అనంతరం స్వామివారికి ప్రసాదం సమర్పిస్తారు. ఆ ప్రసాదాలను గ్రామం నుంచి ఎవరో ఒకరు తయారు చేసుకొని తేవాల్సిందే. అలా తెచ్చిన ప్రసాదాన్ని భజన తర్వాత అందరూ స్వీకరిస్తారు. ఇలా గుడి నిర్మాణం జరిగినప్పటి నుంచి కొనసాగుతోంది. రామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి స్థానిక ముస్లింలు కూడా బియ్యం దానం చేశారంటే గ్రామస్థులు ఎంత కలిసికట్టుగా ఉంటున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.గ్రామంలో కులమతాలకతీతంగా కలిసే ఉంటాం. వినాయక చవితి, శ్రీరామనవమి ఉత్సవాలు ఏవైనా భజన తప్పనిసరి. నాకు గుర్తున్నప్పటి నుంచి గ్రామంలో ఒకే చోట గణపతిని పూజిస్తాం. కొన్నేళ్ల కింద ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించాం. ఆ సమయంలో 41 రోజు నిత్యం దీపారాధన చేయాలని పురోహితులు చెప్పారు. అప్పుడు నేను రెండుసార్లు దీపారాధన చేసేవాణ్ని. అప్పటి నుంచి ఇప్పటి వరకు(నూతన ఆలయాన్ని నిర్మించిన తర్వాత కూడా)నిత్యం దీపారాధన చేస్తున్నాను.



# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు



**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** హుజూర్న గర్ పట్టణంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేనుమకొండ రామరాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74 వ పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముసుకుల చంద్ర రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 1950లో గుజరాత్ నందు మోడీ జన్మించారని ఒక సామాన్య కుటుంబంలో పుట్టి చాయ్ వాలా గా మొదటి జీవితాన్ని మొదలుపెట్టి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మొదలై ముఖ్యమంత్రిగా,ప్రధానమంత్రిగా కొనసాగడం జరుగుతుంది అన్నారు భారతదేశము యొక్క రూపురేఖలు దేశ సమగ్రత దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి పూర్వకాలంలో భారత దేశంలో అప్పులు అడిగిన పుట్టే పరిస్థితి లేదు నేడు ప్రపంచాన్ని మోడీ చరిస్మాతో మంచి సత్ఫపరిపాలన కొనసాగిస్తూ అగ్ర రాజ్యాలకి దీటుగా నిలబడి భారతదేశాన్ని అత్యున్నత స్థాయిలో సైనిక పరంగా గాని ఆర్థిక ఆర్థికపరంగా కానీ దేశాన్ని బలమైన దేశంగా అగ్రరాజ్యాలను కూడా మోడీ ని చూస్తే భయపడే పరిస్థితి తీసుకొచ్చారు దేశానికి వెన్నెముకగా భారతదేశాన్ని బలమైన స్థితికి చేర్చి సైనికపరంగా అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తూ ప్రపంచం మొత్తం కూడా భారతదేశం వైపు చూసేలా ఈ రంగాలను అభివృద్ధి చేస్తూ భారతదేశము యొక్క ఔనత్యాన్ని ప్రపంచ నలుమూలల సాట్టడం జరిగింది అతి త్వరలో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముసుకుల చంద్రారెడ్డి, చింతలపూడి ఉమామహేశ్వరరావు, గరిడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్, టౌన్ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, మేళ్లచెరువు లక్ష్మణ్, కనకయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొల్లోజు నాగేంద్ర చారి, బత్తుల ఉపేందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# అనంతపద్మనాభ స్వామి చతుర్థి వేడుకలు



**హుజూర్ నగర్ నవ భూమి ప్రతినిధి** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో మంగళవారం శ్రీ అనంత పద్మనాభ స్వామి చతుర్థి సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేక కార్యక్రమాలు శ్రీఅనంత పద్మనాభ స్వామి వారి వ్రత పూజా కార్యక్రమం అత్యంత వైభవోపేతముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు ములుగు రాజశేఖర్, మంచి కంటి కృష్ణ చైతన్య, ప్రేమేశ్వరరావు, శీలం నరసింహారెడ్డి, పులిపాటి వెంకటేశ్వర్లు, వెంకట రమణారావు, కటకం ప్రవీణ్, అమర్నాథ్, వెంకట నరసింహారావు, వెంకటేశ్వర్లు, రమేష్, పుల్లయ్య చారి, హనుమంతరావు, మోహన్ రావు, సూర్య శ్రీనివాసరావు, రవికుమార్, గందే వెంకటేశ్వర్లు, ఎలుగురి గౌరీ శంకర్, ఉమామహేశ్వర్, దమయంతి, గర్నె భారతమ్మ, కర్నాటి నాగలక్ష్మి, లక్ష్మి, అనసూర్య, ఉషారాణి, పద్మ, ఆదిలక్ష్మి, వీణ, గాయత్రి, నాగ సునీత, ఝాన్సీరాణి, రాధిక, స్పందన,ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, మరియు శ్రీనివాసచార్యులు, ఆలయ సిబ్బంది, గుమ్మేత గోవింద్ రెడ్డి, యరగాని కిరణ్ గౌడ్, యరగాని రమేష్, వై ఉపేందర్, వై శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం







**మిర్యాలగూడ సెప్టెంబర్ 17:-** మిర్యాలగూడలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపాలిటీలో చైర్మన్ తిరునగరు భార్గవ్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత, పశువైద్య శాలలో ఎడి డాక్టర్ శంకర్ రావు, ఒన్, టూ, రూరల్ పోలీస్ స్టేషన్ లలో ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి.నాగార్జున, కె. వీరబాబు, వైద్యారోగ్య శాఖ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, పంచాయతీ డివిజన్ లో డియల్పిఓ రాఘవరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్స్ పంపిణీ చేశారు.

# మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించాలి

**భువనగిరి నవభూమి,** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే గారి చేతుల మీదుగా మానసిక ఆరోగ్య సంరక్షణార్థము ప్లకార్డును బుధవారం ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ మానసిక సమస్యలు ఏవి ఉన్నా14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పిల్లలు పరీక్షలలో ఫెయిల్ అయిన, మానసిక ఆందోళన ఉన్న, నిరాశకు గురి అయిన ,ఒత్తిడికిగురి అయినా కుటుంబ సభ్యుల మధ్య మానసిక ఆందోళనలు ఉన్న, ఎవరైనా సరే 14416 కు ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లా ఆసుపత్రి భువనగిరి లో మానసిక వైద్యులు డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిస్ట్ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద , జిల్లా వ్యాధి నిరోధక డాక్టర్ రామకృష్ణ ,డాక్టర్ సాయి శోభ, డాక్టర్ వీణ , డాక్టర్ సుమన్ కళ్యాణ్ ఇస్తారి పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా..!

## లంబోదరుడికి ఘనంగా వీడ్కోలు

**నల్లగొండ-నవభూమి:** ఎటుచూసినా చూసినా ఉత్సవ శోభ.. ఎక్కడ విన్నా గణపతి నామస్మరణ.. కోలాటాలు.. డీజే పాటలు.. బ్యాండ్ చప్పుళ్లు.. తీన్మార్ స్టెప్పుల నడుమ లంబోధరుడిని నిమజ్జన శోభాయాత్రలు అట్టహసంగా సాగాయి. నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులను సోమవారం ప్రత్యేకంగా అలంకరించి వాహనాలపై భక్తిశ్రద్ధలతో తరలించి గంగమ్మ ఒడికి చేర్చారు. నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, భువనగిరి వంటి పట్టణాల్లో శోభాయాత్ర సంబురం అంబరాన్నంటింది. గల్లీగల్లీ జై గణేశ్ మహారాజ్‌కీజై నినాదాలతో హోరెత్తాయి. నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్‌నగర్‌లో ఏర్పాటుచేసిన ఒకటో నెంబర్ గణపయ్య విగ్రహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ఇక్కడ లడ్డూను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి రూ.13.50 లక్షలకు దక్కించుకున్నారు. గతేడాది ఈ మండపం వద్ద లడ్డూ రూ.36లక్షలు పలికింది. నల్లగొండ జిల్లాకేంద్రంలో శోభాయాత్రలు ఉదయం ప్రారంభం కాగా, సాయంత్రానికి ఒక్కో విగ్రహం క్లాక్‌టవర్ సెంటర్‌కు చేరువడంతో అక్కడంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. గణనాథులను చూసేందుకు తరలివచ్చిన భక్తులతో పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఒకటో నెంబర్ విగ్రహం మంత్రితోపాటు కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. శోభయాత్ర ప్రారంభానికి ముందు జరిగిన సభలో ప్రముఖ వక్త అప్పల ప్రసాద్ వినాయక విశిష్టతను వివరించగా.. ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు కూడా పాల్గొనడం విశేషం. నల్లగొండ పట్టణంలో మొత్తం 750కిపైగా విగ్రహాలు నిమజ్జనానికి తరలాయి. శ్రీనగర్‌కాలనీలో ఏర్పాటుచేసిన 25 ఫీట్ల విగ్రహం, సావర్కర్‌నగర్ రోడ్డు నెం.1, విద్యానగర్‌లో పెట్టిన 26 అడుగుల విగ్రహాలను శోభాయాత్రలు అత్యంత వైభవంగా సాగాయి. వీటికాలనీలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలోని మట్టి వినాయకుడి నిమజ్జనోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు.

## కులమతాలకు అతీతంగా పండుగలు

**సూర్యాపేట-నవభూమి:** అన్ని మతాలు, కులాల వాళ్లు కలిసి పండుగలు చేసుకుంటూ సూర్యాపేటను గంగా జమునా తెహజీబ్ సంస్కృతికి ప్రతీకగా నిలుపుతున్నారని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని వేదాంత భజన మందిరంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి విగ్రహానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో చాలావరకు గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ముస్లింలు పాల్గొన్నారన్నారు. పట్టణ చరిత్రలో ఇప్పటి వరకు అవాంఛనీయ సంఘటనలేవీ జరుగకుండా గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఎప్పటిలాగే అన్ని రాజకీయ పార్టీలు కలిసి వచ్చి వేడుకలు నిర్వహించడం మంచి విషయమన్నారు. సూర్యాపేట బొడ్రాయి పునఃప్రతిష్ట విషయంలో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. గణేశ్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరిగేందుకు కృషి చేసిన ఉత్సవ కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**నల్లగొండ-నవభూమి:**నల్లగొండ జిల్లాకేంద్రంలోని వల్లభరావు చెరువు, 14వ మైలురాయి, నాగార్జునసాగర్ బిడ్జి గణేశ్ విగ్రహ నిమజ్జనాలను వద్ద కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్ పర్యవేక్షించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. నల్లగొండలో ఏర్పాటుచేసిన చిన్న విగ్రహాలను వల్లభరావు చెరువు, పెద్ద విగ్రహాలను 14వ మైలురాయి, నాగార్జునసాగర్‌కు తరలించారు. మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలను ఉదయమే శ్రీశైలం, భద్రాచలం, వాడపల్లి ప్రాంతాలకు తీసుకువెళ్లారు. నల్లగొండ పట్టణంలో ఎస్పీ పర్యవేక్షణలో 650 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుని సక్సెస్ అయ్యారు. నిమజ్జన ప్రదేశాల్లో అధికారులు ప్రత్యేక క్రేన్లు, లైటింగ్ ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక నల్లగొండ

మతం కంటే మానవత్వం ముఖ్యమని, మత సామరస్యానికి నల్లగొండ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.